విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 25, ఏప్రిల్ -2025 4 పేజీలు

పాడి రైతులకు మేలు చేయండి-ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కోవూరు నియోజకవర్గంలో పాడి రైతులకు మేలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం నెల్లూరులోని విపిఆర్ నివాసంలో పశు సంవర్ధక శాఖ ఏడీలు, పశువైద్యశాల డాక్టర్లతో ఆమె సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన దానా అంశం, పాడి అభివృద్ధిపై సమీక్షలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న పశువుల దానాపై ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆరా తీశారు. ప్రస్తుతం మండలానికి 5.6 టన్నుల ఫీడ్ అందనుందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ప్రస్తుతానికి ఒక్కో పాడి రైతుకు ఒక బ్యాగ్ చొప్పున అందిస్తామని వివరించారు. పశువుల దానాకు సంబంధించి ఎక్కడ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి మండలానికి ఫీడ్ అందేలా చూడాలన్నారు. పాడి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న దానాపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఆమె తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన మినీ గోకులాల పురోగతిపై ఎమ్మెల్యే ప్రశాంతీ రెడ్డి ఆరా తీశారు. మినీ గోకులాలు త్వరగా పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు. అలాగే అధికారులు ప్రజలు స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇందుకూరుపేట ఏడి మురళీకృష్ణ బుచ్చిరెడ్డిపాలెం మండల ప్రసన్నాంజనేయరెడ్డి కోవూరు కృష్ణమోర్య మారియు, పశు వైద్యశాలల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మద్యం పాలసీలో జగన్ విప్లవత్మాక మార్పులు..చంద్రబాబుది అబద్ధపు ప్రచారాలు

ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తీవ్ర ధ్వజం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలోవైఎస్ఆర్సిపి నెల్లూరమద్యం మాఫియా కి వ్యతిరేకంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో పారదర్శకంగా ఉండేలా ఒక మంచి మార్పుని తీసుకు వచ్చారు. అద్భుతమైన ఈ మద్యం పాలసీ మీద చంద్రబాబు నాయుడు తనకి అలవాటు అయిన అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు .దీనికి సంబందించి గత 2024 సెప్టెంబర్ లో ఒక కేసుని ఫైల్ చేసి అక్టోబర్ లో 20 డిస్లరీలపై దాడులు జరిపి 8 నెలలు సీఐడి విచారణ చేసి..ఒక్క ఎవి డెన్స్ కూడా టిడిపిప్రభుత్వంసంపాదించ లేకపోయిందని దుయ్య బట్టారు. గత మద్యం పాలసీ విధానాలపై వాసుదేవ రెడ్డి, సత్య ప్రసాద్ రెడ్డి వద్ద తప్పుడు వాంగ్మూలాలను నమోదు చేసి ఆ కాన్ఫషన్ స్టేట్మెంట్ ఆదారంగా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పై అక్రమ కేసు నమోదు చేసి అరెస్టు చేశారని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో .. ఇదే వాసుదేవ రెడ్డి ఇచ్చిన కంప్లైంట్ తో టిడిపి ప్రభుత్వం చేసిన మద్యం కుంభకోణంలో చంద్రబాబు నాయుడుని ఏ3 గా పేర్కొంటూ సిఐడి కేసు నమోదు చేసిందన్నారు. ఆ కేసుకు సంబంధించి సీఐడీ దగ్గర పూర్తి ఆదారాలు ఉన్నాయని అన్నారు ఈరోజు ఆ కేసును పక్కదారి పట్టించేందుకే..అదే వాసుదేవ రెడ్డి, సత్య ప్రసాద్ రెడ్డి తో.. తప్పుడు వాంగ్మూలాలు నమోదు చేయించి డైవర్షన్ పాలిటిక్స్లో భాగంగా వైస్సార్సీపీ మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండి పడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం దుకాణాల్లో కేవలం.. క్యాష్ ట్రాన్సాక్షన్స్ మాత్రమే జరిగాయని.. టిడిపి ప్రజల్లో అవాస్తవాలను ప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో మద్యం దుకాణాల్లో నిబంధనలకు అనుగుణంగానే క్యాష్ ట్రాన్సాక్షన్ తో పాటు ఆన్ లైన్ ట్రాన్సాక్షన్ అన్నింటిని అందుబాటులో ఉంచామని అన్నారు . క్యాష్ కలెక్షన్ వస్తే ఏ రోజు కలెక్షన్ ని ఆ రోజు బ్యాంకులో సదరు షాపులోని ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ ఏపీఎస్ బీసీలో డిపాజిట్ చేయడం 100% జరుగుతుంది. ఇది వాస్తవం ఇప్పుడు టిడిపి ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా.ఇది కాదు అని చెప్పగలరా. నిరూపించగలరా అని ప్రశ్నించారు . అది మానేసి ఈరోజు వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి గారు తీసుకువచ్చిన మద్యం పాలసీ విధానాలను తప్పు పట్టడమే.. పనిగా టిడిపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వం పదేపదే అబద్ధాలు చెబుతూ.. అదే నిజమనే భ్రాంతిలో.. ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తుందన్నారు.సాఫ్ట్ వెర్ గురించి: మద్యం పాలసీ విషయంలో గతంలో టిడిపి తీసుకువచ్చిన ప్రైవేటు సిటెల్ సాఫ్ట్వేర్ ను జగన్మోహన్ రెడ్డి రద్దుచేసి ప్రభుత్వ షాపులకు అనుగుణంగా అద్భుతమైన విశిష్ట సాఫ్ట్వేర్ తీసుకొచ్చి.. మద్యం పాలసీని మరింత పారదర్శకంగా నిర్వహించారని తెలిపారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం కూడా అదే సాఫ్ట్వేర్ని ఉపయోగిస్తావుంది. దీని మీద కూడా అసత్యాలు మాట్లాడుతున్నారు టిడిపి ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా బెల్టు షాపులను తీసుకువస్తే.. జగన్మోహన్ రెడ్డి గారు వచ్చిన తర్వాత 43 వేల బెల్ట్ షాపులను రద్దు చేశారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కొత్త డిస్లరీలను కాని, కొత్త బ్రాండ్ ని కూడా.. తీసుకురాకుండా.. ఉన్న అన్ని డిస్లరీలను కొనసాగించింది గతంలో టిడిపి ప్రభుత్వం తన స్వంత మనుషులు అయిన 4 డిస్లరీలను 50% పైగా స్టాకు ప్రొక్యూర్ మెంట్ చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం మద్యం షాపుల్లో .. ప్రతి ఒక్క మద్యం సీసాను స్కానింగ్ చేసి మరి పూర్తి పారదర్శకంగా అమ్మకాలు జరిపేమన్నారు.ఆ డేటా కూడా ఇప్పుడు ప్రభుత్వం దగ్గర ఉంది. ఆ వద్దతి

2

ఉగ్ర దాడిలో అసువులు బాసిన మధుసూదన్‌కు వామపక్ష నేతల నివాళి

విశాలాంధ్ర-కావలి : కాశ్మీర్ లో తీవ్రవాదుల దాడిలో అశువులు బాసిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ భౌతిక కాయం వద్దకు చేరుకొని పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. వారి కుటుంబానికి తీవ్ర సంతపాన్ని తెలియ చేసారు. మధుసూదన్ కుటుంబానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అండగా ఉండాలని కోరారు. వామపక్ష పార్టీ ఎప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియచేశారు. కాశ్మీర్ లో ఉగ్రవాదులు జరిపిన దాడి అత్యంత హేయమైన దాడి అన్నారు. ఇది దేశంపై జరిగిన దాడిగా అభిప్రాయ పడ్డారు. కుటుంబాల ముందే వాళ్ళ మగవాళ్ళను అత్యంత అమానుషంగా చంపడం ఖచ్చితంగా పశుతత్వం. 23 మంది అమాయక ప్రజలు బలయ్యారు. వారి కుటుంబాలు నరకయాతన అనుభవించారు. మతం పేరుతో మరణం హోమం సృష్టించి దేశాన్ని అస్థిర పాలు చేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మత విద్వేషాలకు ప్రజలు దూరంగా ఉండాలి. ఈ దేశం సర్వ మానవ సమానత్వం స్ఫూర్తిగా కలిగిన దేశమన్నారు. ఈ దాడిని ప్రజలందరూ మతాలకు అతీతంగా ముక్త ఖంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ దాడి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే. ఇంటలిజెన్స్ నిర్లక్ష్యం చాలా స్పష్టంగా ఉంది. కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చిన తరువాత తీవ్రవాద దాడులు లేవని ప్రజలకు రక్షణ కల్పిస్తున్నామని చెప్తున్న మాటలు అన్నీ ప్రచారం ఆర్భాటం తప్పితే ఆచరణలో ప్రజల రక్షణ గాలికి వదిలేసారని అన్నారు. ముందుగా ప్రజలకు రక్షణ కల్పించకుండా దాడులు జరిగిన తరువాత దాన్ని ఇతర మతాలకు, శత్రు దేశాలకు చుట్టి మార్కెట్ చేసుకోవడంలో బిజెపి ముందు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, పీడీఎస్ రాష్ట్ర మాజీ నాయకులు కరవది భాస్కర్, సీఐటీయూ నాయకులు కృష్ణ మోహన్‌లు ఉన్నారు.

అలరించిన చంద్రబోస్ పాటలు.. వేడుకగా వెంచర్ ప్రారంభం

విశాలాంధ్ర - మనుబోలు : తొలి కలయికతో బాబు అగస్ట్ ను ప్రేమించానని గాయకుడు చంద్రబోస్ తెలిపారు. మండల కేంద్రమైన మనుబోలు హైవేపై ఆరా వెంచర్ను గురువారం ఘనంగా ప్రారంభించారు. కన్నడ హీరోయిన్ ప్రియా హెగ్డే నెల్లూరు హీరోయిన్ నిషిత అదేవిధంగా హీరోయిన్ అనన్య చేసిన సందడి అందర్నీ ఆకట్టుకుంది ఈ సందర్భంగా ఆస్కార్ అవార్డు గ్రహీత సుభాష్ చంద్రబోస్ సభలో మాట్లాడుతూ బంగారం కన్నా భూమి మీద పెట్టుబడి పెడితే పదింతలు ఆదా పొందవచ్చని అన్నారు బాబు ఆగస్టును చూసిన తొలి కలయిక లోనే ప్రేమలో పడ్డానని చేతులు విసిరారు శ్రీయ ప్రారంభానికి విచ్చేసిన ముగ్గురు హీరోయిన్లను అభినందించారు ఆస్కార్ ప్రారంభించిన 95 సంవత్సరాల్లో నాటు నాటు పాటకు రావడం గర్వంగా ఉందని తెలిపారు పాటలు పాడి అలరించారు భూమి బంగారం అన్నారు. ప్రియా అయితే చెప్పినట్టుగా శ్రియ రియల్ కంపెనీ నమ్మకానికి మారుపేరని తెలిపారు. బాబు ఆగస్టు మాట్లాడుతూ బిజీ షెడ్యూల్లో తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన సుభాష్ చంద్రబోస్ కు అభినందనలు తెలిపారు ప్రతి ఒక్కరూ భూమి కొని విజన్ పాటించాలని సూచించారు శ్రీయ రియల్ కంపెనీలో ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు భూమ్మీద పెట్టుబడి పెడితే పేదరికాన్ని నిర్మూలించ వచ్చున్నారుడబ్బు సంపాదనే లక్ష్యం కాకుండా ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలని కోరికతో రియల్ వ్యాపారాన్ని ప్రారంభించామన్నారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు చివర్లో వెంచర్ బ్రోచర్ను విడుదల చేశారు. జోన అధ్యక్షతన కార్యక్రమం విజయవంతం అయింది వెంచర్ యజమాని రాధాకృష్ణ శ్రీయ రియల్ కంపెనీ సిబ్బంది జిల్లా వ్యాప్తంగా రియాల్టర్లు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సహకార, స్నేహ, మానవ సంబంధాలను బలోపేతమే ఇస్కఫ్ లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సమాజంలో రోజురోజుకూ దూరమౌతున్న మానవ సంబంధాలను బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, అందుకోసం ఇస్కఫ్ దశాబ్దాలుగా కృషి చేస్తోందని ఇస్కఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్. వి. రమేష్ వెల్లడించారు. మన సమాజంలో ప్రజాస్వామ్య విలువలు క్షీణిస్తున్నాయని, పరిరక్షించేందుకు మేధావి వర్గం స్నేహ హస్తం అందించాలని ఆయన కోరారు. భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) నెల్లూరు జిల్లా మహాసభ గురువారం నెల్లూరులోని మాగుంట లేఅవుట్ లో గల చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్లో జరిగింది. ఈ నెల 26,27 తేదీలలో మదనపల్లిలో జరిగే ఇస్కఫ్ 20వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రమేష్ సంఘ సభ్యులను కోరారు. ఇసుక జిల్లా కార్యదర్శి రామచంద్రమూర్తి మాట్లాడుతూ ఇస్కఫ్ లక్ష్యం స్నేహ పూర్వక సంబంధాలను సాంస్కృతిక వ్యవహారాలను దేశ దేశాలలో ఉన్నటువంటి విభిన్న సాంప్రదాయాలను ఒకరికొకరి పంచుకుంటూ సాంస్కృతిని సంబంధాలను పెంపొందించు కోసం ఏర్పడింది అన్నారు. ఇస్కఫ్‌రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె దయాశంకర్ మాట్లాడుతూ శాంతి సాసాంస్కృతిక సంబంధాలు పరస్పరం మెరుగుపరచుకోవటానికి సంవత్సరాలకు పైగా ఇసుక కృషి చేస్తుందని అందులో భాగంగా ఈరోజు నెల్లూరులో ఈ మహాసభల సందర్భంగా కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడిని నీ ఖండించవలసిన అవసరమే అవసరం ఉందని దేశంలో ఉగ్రవాదాన్ని రూపుమాపాలనే లక్ష్యంతో ఏర్పడినటువంటి సంస్థలు శాంతి సంఘీభావసంఘం,ఇస్కఫ్ లుఅని నెల్లూరు జిల్లాలో ఈ సంఘంలో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో పనిచేసినటువంటి వారు ఎందరో ఉన్నారని వారందరినీ స్మరించుకుంటూ జిల్లాలో ఈ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు మనమందరం కృషి చేయవలసిన బాధ్యత మనపైన ఉన్నదని అన్నారు.ఈ సందర్భంగా ఇటీవల ఉగాదిపురస్కారాలు అందుకున్న నెల్లూరు జిల్లా వాసులను సంఘం తరఫున ఘనంగా సన్మానించారు. గ్రహీతలు ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం డైరెక్టరు మాడభూషి సంపత్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ ఈతకోట సుబ్బారావు, కావలికిచెందినదానంఅంకయ్య,టేకుమళ్ళ వెంకటప్పయ్య లు వున్నారు. ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలియజేస్తూ సభ రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి ఘనంగా నివాళులు అర్పించింది.ఈ సమావేశానికి సంఘం అధ్యక్షులు రమేష్ అధ్యక్షత వహించగాసిపిఐ నాయకులు వి రామరాజు జర్నలిస్ట్ యూనియన్ నాయకులుఏ జయ ప్రకాష్, పీఎంపీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వేణుగోపాల్,ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం డైరెక్టరు మాడభూషి సంపత్ కుమార్, బిఎన్ రాజు,ఆనందరావు,జర్నలిస్ట్ ప్రతాపరెడ్డి, మహిళా నాయ కురాలు మాధవి, మహాలక్ష్మి, సుభద్రదేవి, ఖజా,నాగేంద్ర, లీలా మోహన్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుది అబద్ధపు ప్రచారాలు

(మొదటి పేజీ తరవాయి)

టీడీపీ ఎప్పుడు అమలు చేయలేదు. అంతా దోపిడీ మాత్రమే జరిగింది టిడిపి ప్రభుత్వంలో ఉన్న 4300 మద్యం షాపులను.. జగన్మోహన్ రెడ్డి గారు ఇళ్ల మధ్యన, మసీదులు, దేవాలయాల దగ్గర ఉండే వాటిని తొలగించి కేవలం 2934 షాపులకు కుదించి.. మద్యం నిత్యం అందుబాటులో ఉండకూడదు అన్న కారణంతో అమ్మకాలు జరిపారని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి గతంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి.. 20,000 మందికి ఉపాధి కల్పించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం మద్యం పాలసీ విషయంలో.. అక్రమాలకు పాల్పడ్డమే కాకుండా.. మద్యాన్ని విచ్చలవిడి చేసిందని ఆరోపించారు.ఈరోజు ప్రజలు వద్దు అని మొత్తుకుంటున్నా టి డి పి ప్రభుత్వం వినకుండా.. ఇళ్ల మధ్య, అపార్ట్మెంట్ల వద్ద, దేవాలయాలు స్కూలు మసీదులు ఉండే ప్రాంతాల్లో విచ్చలవిడిగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి.. ప్రజలను ఇబ్బంది గురి చేస్తున్నారని ఆరోపించారు.మద్యం షాపుల్లో అనధికారికంగా పర్మిట్ రూములు పెట్టి 24లి 7 అంటే రాత్రి సమయంలో సైతం అమ్మకాలను ప్రోత్సహిస్తూ.. మద్యం అమ్మకాల్లో దుకాణదారులకు 20 % పెంచి టార్గెట్లు పెడుతూ.. మద్యం విచ్చలవిడిగా దొరికే లాగా.ఈరోజు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు.. పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.దీంతో మద్యం తాగే వారు ఎక్కువయిపోయి.. ఇళ్లల్లో వస్తువులు, మంగళ సూత్రాలు.. కుదువ పెట్టి.. తాగుతూ.. జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. టిడిపి తీసుకొచ్చిన మద్యం విధానాల వలన.. మద్యం విచ్చలవిడిగా దొరకడంతో.. శాంతి భద్రతలు క్షీణించి.. రోడ్లపైనే హత్యలు చేసుకునే పరిస్థితికి.. ఆంధ్రప్రదేశ్ చేరుకుందన్నారు. ఈరోజు చంద్రబాబు ప్రభుత్వంలో.. మద్యం పాలసీ విధానంలో పూర్తిగా అవకతవకలకు పాల్పడుతూ.. టిడిపి నేతలు తమ జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు.గతంలో చంద్రబాబుపై సిఐడికి.. వాసుదేవ రెడ్డి.. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తే.. ఈరోజు అదే వాసుదేవరెడ్డి, సత్య ప్రసాద్ ల వద్ద తప్పుడు వాంగ్మూలాలు నమోదు చేసి..మూడు వేల కోట్ల అవినీతి జరిగిందని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పై.. తప్పుడు కేసు బనయించారన్నారు.ఇలా కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. నేతలపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కేసులు నమోదు చేస్తూ.. పైశాచిక ఆనందం పొందుతుందన్నారు. ఇలాంటి కేసులకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బెదిరేది లేదని.. చట్టపరంగా అన్ని ఎదుర్కొంటామని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయవలసి వస్తుందనే..కారణంతో టిడిపి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా.. ఇలాంటి సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తుందని ధ్వజమెత్తారు.

పేకాట స్థావరం పై దాడి

విశాలాంధ్ర - అనంతసాగరం : పేకాటా స్థావరం పై గురువారం పోలీసులు దాడి చేసి 12 మంది జూదారులను అరెస్టు చేసి వారివద్ద ఉన్న నగదును స్వాదినం చేసుకున్నారు.ఆత్మకూరు సిఐ తెలిపిన వివరాల మేరకు అనంతసాగరం పోలీసు స్టేషన్ పరిధిలోని బొమ్మవరం గ్రామంలో ని శివారు ప్రాంతంలో కొందరు పేకాటా ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులు సంయుక్తం గా జూదారులను అరెస్టుచేశారు.వారివద్ద నుండి 69500 రూపాయలు,5 బైకు లను స్వాదినం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించాలి : బీజేపీ జిల్లా నేత బోలా శీను

విశాలాంధ్ర -నెల్లూరు :పాకిస్తాన్ ను ఉగ్రవాద దేశం గా ప్రకటించాలని జిల్లా బిజెపి నేత బోలా శీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లా వాసి సోమిశెట్టి మధుసూదన్ రావు ఉగ్రకాల్పుల్లో బలి కావడం జిల్లా వాసులను కలచివేస్తుంది ఉగ్రవాదులు సూక్తులు చెప్పించి ముస్లింలు కాదని నిర్ధారించుకొని హిందువులును లక్ష్యంగా మారణకాండ సాగించారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు భారతదేశంలో హిందువులను లక్ష్యంగా చేసుకున్నట్లుగా అర్థమవుతుంది. ఈ ఉగ్రదాడి దేశంలో హిందువులకు హెచ్చరిక జారీ చేసినట్లు ఉంది.ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో పాకిస్తాన్ ను ఉగ్రవాద దేశంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తీవ్రవాదం పట్ల హిందువులు జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది. ఉగ్రముకలను సమూలంగా నిర్మూలించాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలనినివాళి అర్పించారు.అమాయక పర్యాటకులపై.. పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన.. దాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు.పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్యఅని అన్నారు.ఇలాంటి దాడులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించకుడదని అన్నారు.ఇలాంటి దాడులకు అడ్డుకట్ట వేసేందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలన్నారు.రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు జరగకుండా ముష్కర ముకలను ఆట కట్టించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

.36

విశాలాంధ్ర-కొండాపురం : విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో కూలీలు దగ్గరమైన సంఘటన కొండాపురం మండలం రామానుజపురం గ్రామం లో గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బాధితుడు బండ్లమూడి మధు తెలిపిన వివరాలు మేరకు.. తాము బంధువుల ఇంట్లో వివాహానికి వేరే ఊరు వెళ్లి సందర్భంలో విద్యుత్ ప్రమాదం నెలకొందని తెలిపారు. ఈ ఘటనలో గుడిసె పూర్తిగా కాలిపోయి%శీ%ది. వంట సామాగ్రి 20000 నగదు పూర్తిగా ఖాళీ మసైపోయాయి. సుమారు లక్ష రూపాయల నష్టం వాటిని బాధితులు వాపోయాడు. ప్రభుత్వం తమ ఆదుకోవాలని కోరుతున్నారు.

సంఘటనలు తెలుసుకొని విఆర్ఓ మహేష్ గ్రామానికి చేరుకుని ప్రమాద వివరాలు సేకరించారు. ఉన్నత అధికారుల దృష్టికి%ష్ట్ర% తీసుకెళుతున్నట్లు తెలియజేశారు.

తండ్రి జ్ఞాపకార్థంగా రక్తదానం

విశాలాంధ్ర -కందుకూరు: కందుకూరు మండలం కొండముడుసు పాలెం గ్రామానికి చెందిన తలమంచి వంశీ వాళ్ళ నాన్న తలమంచి శ్రీను మొదటి వర్ధంతి సందర్భంగా కందుకూరు ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నందు రక్త దానం చేసి వాళ్ళ నాన్నకి ఘనమైన నివాళులు అర్పించారు.ఇలా వర్ధంతికి రక్తదానంతో నివాళులు అర్పించి కందుకూరు పట్టణ యువతకి ఒక మంచి సంస్కృతితో స్ఫూర్తిగా నిలిచిన తలమంచి వంశీ కి కందుకూరు ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ షాజుద్దీన్, కందుకూరు రెడ్ క్రాస్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు అభినందనలు తెలియజేశారు.యువత అందరూ మీ రక్తదానంతో మీకు ఇష్టమైన వారి పుట్టినరోజులకి, పెళ్ళిరోజులకి శుభాకాంక్షలు,జయంతి, వర్ధంతిలకు నివాళులు అర్పించి తద్వారా ఈ ఎండాకాలంలో రక్తం దొరక్క ఇబ్బంది పడే మరొక కుటుంబంలో సంతోషాలు నింపాలని, ఆరోగ్యవంతమైన యువత అందరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కందుకూరు రెడ్ క్రాస్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు ఆకాంక్షించారు.

స్వచ్ఛభారత్ ఎంఆర్సీ రమణయ్యకు ఘన సత్కారం.

విశాలాంధ్ర-కందుకూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు మండలం స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కోఆరినేటర్‌కు జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా ఘన సత్కారం లభించినది విధులు పట్ల అంకిత తన పని తాను చేసుకుంటూ మండలం నందు 19 గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నీటిపారుదల కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తున్నందుకు ఈ ఘనసత్కారం లభించినది అని తెలిపారు ముమ్ముందు ఇదేవిధంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు గ్రామపంచాయతీ నందు మరింత మెరుగుగా బాధ్యతగా చేయుటకు బాధ్యత వహిస్తానని తెలిపారు ఈ కార్యక్రమం నందు మండల ఎంపీపీ ఇంటూరి సుశీల జడ్పిటిసి సభ్యులు తొట్టెంపూడి అనసూయ మండల అభివృద్ధి అధికారి రత్న జ్యోతి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కలువాయి మండలంలో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-కలువాయి : గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంను పెన్న బద్దవోలు, తెలుగురాయపురం గ్రామాలలో ఘనంగా నిర్వహించారు, తొలుత మహాత్మా గాంధీ , భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చోళుల దగ్గర నుంచి పంచాయతీ రాజ్ వ్యవస్థ ఉందని మనకు స్వతంత్రం వచ్చిన తర్వాత 1964లో జాతీయ పంచాయతీరాజ్ వ్యవస్థను తీసుకురావడం పంచాయతీరాజ్ వ్యవస్థలో విధులు నిధులు సక్రమంగా లేవని 73వ రాజ్యాంగ సవరణలో మార్పులు చేర్పులు చేయడం జరిగిందన్నారు ఏ గ్రామ పంచాయతీకి సంబంధించి ఆ గ్రామ పంచాయతీలో నే సంపద సృష్టించుకుని ఆ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం రావలంటే గ్రామీణ వ్యవస్థ బలోపేతం కావాలన్నారు ప్రతి పంచాయతీలో గ్రామసభలో ఏర్పాటు చేసుకొని గ్రామ సభలో తీర్మానాలు చేసుకొని గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలన్నారు , అనంతరం పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు పలు విషయాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు స్విమ్మింగ్ అవకాశయి కమిషనర్ కే అనూష

విశాలాంధ్ర -కందుకూరు: కందుకూరు ఉప్పు చెరువు నందు పురపాలక సంఘం వారు ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ ఫుల్ నందు ఈనెల 28వ తేదీ నుంచి ప్రతిరోజు ఉదయం 6:30 నుండి 8 గంటల వరకు స్విమ్మింగ్ చేసుకొనుటకు అవకాశం కల్పిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ కే అనూష తెలిపారు. అదేవిధంగా ఈత నేర్చుకునే ఆసక్తి గల మహిళలకు మాస్టర్ ట్రైని దాసరి లక్ష్మీ దుర్గ చే ట్రైనింగ్ ఇవ్వబడును కావున ఈ సదవకాశాన్ని ఆసక్తిగల మహిళలందరూ మున్సిపల్ కార్యాలయము నందు కానీ స్విమ్మింగ్ పూల్ వద్ద కౌంటర్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె అనూష ఒక ప్రకటనలో తెలిపారు.

డబ్ల్యు.హెచ్.ఓ నిపుణులు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సందర్శన

విశాలాంధ్ర -అనంతసాగరం : ప్రపంచ ఆరోగ్య సంస్థ జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమ నిపుణులు డాక్టర్ భవాని రామకృష్ణ అనంతసాగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న టిబి యూనిట్ ట్రూ నాట్ లేబరేటరీ పరికరాలను వాటి పనితీరును వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు ఎన్ని పరీక్షలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న టీబీ వ్యాధిగ్రస్తుల రికార్డులను పరిశీలించారు. అనుమానిత రోగుల నుంచి సేకరించిన గళ్ళ శాంపిల్స్ ను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు ప్రత్యక్షంగా టిబి వ్యాధిగ్రస్తురాలిని పరిశీలించి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని విషయంపై ఆరా తీశారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం లో భాగంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించడం జరుగుతుందని ఆ క్రమంలో అనంతసాగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణులు డాక్టర్ భవాని రామకృష్ణ తెలిపారు ప్రతి ఒక్కరూ క్షయ నిర్మూలనలో భాగస్తులు కావాలని కోరారు.వారి వెంట జిల్లా క్షయ నిర్మూలన సిబ్బంది ఆత్మకూర్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉగ్ర బాధితుడు దివంగత మధుసూదన్‌కు కావలి కన్నీటి నివాళి

విశాలాంధ్ర-కావలి:ఘటన విషయం తెలుసుకున్నప్పటి నుంచి బాధిత కుటుంభ సభ్యులకు ధైర్యం చెబుతూ, అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ఘటనను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే క్రిష్ణా రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించినఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, సత్యకుమార్, నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ క్రిష్ణ కాంత్, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి, స్థానిక అధికారులుఅధైర్య పడవద్దని, అండగా వుంటామంటూ బాధిత కుటుంభానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారుల బాసటమధుసూదన్ అమర్ రహే అంటూ వేలాదిగా తరలి వచ్చిన ప్రజానీకం, ఉగ్ర మూకలను అణచివేయాలని ప్రజానీకం నినదించింది.

ప్రజా సంక్షేమంలో పంచాయతీరాజ్ కీలకం :ఎంపిడిఓ భవాని

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల కార్యాలయంలో గురువారం పంచాయతీరాజ్ జాతీయ దినోత్సవం ఘనంగా జరిగింది.పంచాయతీ కార్య దర్శులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది,రాజకీయ నాయకులతో కలిసి ఏర్పాటు చేశారు. మండల ప్రజా పరిషత్ చెర్మన్ కుమ్మరిగుంట ప్రసన్నను,జెడ్పిటిసి, వైస్ చెర్మన్ చిగురు పాటి ప్రసన్నాను శాలువాలతో, ఎంపిడిఓ భవానిని సన్మానించారు. అనంతరం ఎంపిడిఓ భవాని అందిరి చేత ప్రతిజ్ఞ చేయించారు.దేశ పునర్నిర్మాణ సారథి పంచాయతీ రాజ్ అని ప్రజల కోసం పుట్టిందన్నారు. నీరు, వీధికి వెలుగు, చక్కని రోడ్డు, పారిశుద్యం, ప్రజా రోగ్యం ప్రధాన లక్ష్యమన్నారు. పంచాయతీ రాజ్ ఉద్యోగిగా గర్విద్దాం.ప్రజా సంక్షేమ సేవలో తరిద్దాం..జై బోలో పం చాయతీ రాజ్ జైజై బోలో పంచా యతీ రాజ్ అని ప్రతిజ్ఞ చెయిం చారు.పంచాయితీ రాజ్ కుటుం బంలో ప్రతీ సభ్యునికీ ,జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రంలో టిడిపి అధ్యక్షులు దందొలు వేంక టేశ్వర రెడ్డి,మండల పరిపాలనా ధికారి దశరధరామిరెడ్డి,సీనియర్ అసిస్టెంట్ పిల్ల కుదుపు చంద్రా, పంచాయతీ కార్యదర్శులు,మండల కార్యాలయం,సచివాలయ సిబ్బంది, టిడిపి నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు : హెచ్ఎం సడ్డా జనార్దన్ రెడ్డి

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని చీపినాపి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సర 10వ తరగతి పరీక్షల ఫలితాలలో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచారు, పొత్తూరు వంశికాపరమేశ్వరి 600 మార్కులకుగాను 538 మార్కులు సాధించి ప్రథమ స్థానం సాధించగా, గార్లపాటి హాసిని 536 మార్కులతో ద్వితీయ స్థానంలోను, షేక్ హర్షియా 469 మార్కులతో తృతీయ స్థానాలలోను నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సడ్డా జనార్ధన రెడ్డి, చిన్నారులైన విద్యార్థులను అభినందించి సత్కరించారు. అలాగే అంకిత భావంతో కష్టపడి పనిచేసి ప్రధానోపాధ్యాయుల వారి ఆదేశాలతో ప్రతిరోజూ స్టడీ అవర్లు నిర్వహించడం,నిరంతరం అభ్యసనాన్ని పర్యవేక్షణ చేసి 72% ఉత్తీర్ణత సాధించడంలో కృషి చేసిన పాఠశాల అధ్యాపక బృందాన్ని కూడా ప్రధానోపాధ్యాయుల, గ్రామ సర్పంచి గోపి దేశి పెంచలయ్య, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ షేక్ కాలేషాలు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -నెల్లూరు (కలెక్టరేట్) : నెల్లూరు లోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గాంధీజీ విగ్రహానికి జెడ్పి డిప్యూటీ సీఈఓ జె మోహన్ రావు, డిపిఓ ఇంచార్జ్ రమణయ్య గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పంచాయతీరాజ్ ఉద్యోగులందరికీ పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జడ్పీ పరిపాలన అధికారులు వి కొండయ్య, వసంత డిపిఓ పరిపాలన అధికారి మాలకొండయ్య, జడ్పీ డిప్యూటీ సీఈవో ఇన్చార్జి డిపిఓ చే సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో ఎన్ వి సుబ్రహ్మణ్యం ఎన్వి రవికుమార్ లక్కాకుల పెంచలయ్య, బి వి రమేష్ బాబు, శివ, కే భీమ్ రెడ్డి, డిపిఓ సిబ్బంది రవి, కృష్ణ, జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలకు మట్టి నమూనాల సేకరణ

విశాలాంధ్ర- నెల్లూరు (కలెక్టరేట్) : నెల్లూరుజిల్లాలోని ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలో గురువారం ఆత్మకూరు డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వి దేవసేనమ్మ, ఏఎస్ పేట మండల వ్యవసాయ శాఖ అధికారి టి.రజిని ఆధ్వర్యంలో వ్యవసాయానికి మట్టి నమూనాలను సేకరించారు. ఈ మట్టి పరీక్షల వలన నేల స్వభావం నేలకు అందవలసిన పోషకాలను తగిన పరిణామంలో అందించడం వలన అనవసరమైన ఖర్చులను తగ్గించి నాణ్యమైన ఆధునిక దిగుమతులను సాధించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ చిరంజీవి, వి ఏ ఏ హేమంత్ వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుంపర్లపాడు రైతు సేవా కేంద్రంలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలైన మినుము, పెసర, అలసంద, మొక్కజొన్న వంటి పంటలు సాగు చేసుకోవాలని తద్వారా రైతులు లబ్ధి పొందవచ్చని రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వ్యవసాయ అధికారులు సూచించారు.

ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు:మండలంలోని అక్కమాంబపురం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎస్.ఎం. సి ఛైర్ పర్సన్ సుమిత్ర, వైస్ ఛైర్మన్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి, సహ ఉపాధ్యాయులు చంద్ర మోహన్, తల్లిదండ్రులు హాజరయ్యారు. విద్యార్థుల ప్రగతి సూచికల ఆధారంగా బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి.

కలానికి సంకెళ్లు వేయాలని అనుకోవడం మూర్ఖత్వం: జర్నలిస్ట్ సంఘాలు

విశాలాంధ్ర -మనుబోలు: దాడులు, దౌర్జన్యాల ద్వారా కలానికి సంకెళు వేయాలనుకోవడం మూర్ఖత్వం అని గూడూరు ప్రింట్ మీడియా డివిజన్ అధ్యక్షుడు బాబు మోహన్ దాస్ అన్నారు. ఏలూరు సాక్షి కార్యాలయం పై ఎమ్మెల్యే చింతమనేని అనుచరుల దాడికి నిరసనగా మనుబోలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు గురువారం డిటి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు నచ్చని వార్తలు వ్రాసే జర్నలిస్టులు, పత్రికా కార్యాలయాలపై రాజకీయ పార్టీల నేతలు, వారి అనుచరులు దాడులకు తెగబడడం ఇటీవల కాలంలో పరిపాటిగా మారిందన్నారు. సాక్షి కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనుబోలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ప్రతినిధులు జగదీష్ బాబు, సుధాకర్, శ్రీనివాసులు, సాయి, భాష, శంకర్, శ్రీధర్ రెడ్డి తదితరులున్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు :కోవూరు గ్రామ సచివాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామసభ సర్పంచ్ ఆవుల మాధవరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాధవరావు మాట్లాడుతూ గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం దిశగా పల్లె ప్రగతి దేశానికి ప్రగతి. ప్రజాస్వామ్య చరిత్రలో పంచాయితీలకు ఒక ప్రత్యేక స్థానం. గ్రామ పంచాయితీ సక్రమ నిర్వహణ దేశానికే ప్రగతి. అభివృద్ధికి సూచిక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహ, సచివాలయ సిబ్బంది, నాయకులు నాదెండ్ల రమణయ్య, మహీంద్రా, వెంకటేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో మండల టాపర్

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఈ ఏడాది ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని విబిఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు టాపర్ గా నిలిచారు. ఈ మేరకు జిబిఆర్ విద్యాసంస్థలు వైస్ ఛైర్ పర్సన్ శైలజ రెడ్డి మాట్లాడుతూ వివిఆర్ హైస్కూల్ని ఊటుకూరు బ్రహ్మారెడ్డి స్థాపించడం జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో వాకాటి నేత్ర అనే విద్యార్థి 593 మార్కులు సాధించి మండలంలోని టాపర్గా నిలిచిందన్నారు. అలాగే 590 మార్కులతో దాసరి హేమంత్, మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచాడన్నారు. ఈ ఉన్నత పాఠశాల నుండి మొత్తం 80 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా అందులో 29 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారన్నారు. అలాగే 56 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులను సాధించడం జరిగిందన్నారు సోషల్ సబ్జెక్టులో 100కి 100 మార్కులు 11 మందికి, తెలుగులో వందకి వంద ముగ్గురికి, గణితంలో వందకి వంద ఒకరు సాధించారని ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఛైర్మన్ వైస్ ఛైర్మన్లు ఊటుకూరు శ్రీనివాస్ రెడ్డి, వై ఛైర్ పర్సన్ శైలజ రెడ్డిలు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయల నగదు బహుమతి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శివకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఎంపీడీఓ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఎంపిడిఓ భవాని ప్రజ లకు ఎండలు సెగలు రేపుతున్న సందర్భంగా గురువారం చల్లని కుండలలో మంచినీటి చలివేంద్ర ను ఏర్పాటు చేసారు. మొదటి రోజు మజ్జిగతో మండల ప్రజా పరిషత్ చెర్మన్ కుమ్మరి గుంట ప్రసన్న,జెడ్ పిటిసి వైస్ ఛైర్మన్ చిగురు పాటి ప్రసన్న రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి, చెతులు మీదుగా ప్రారంభించి అందరికి మజ్జిగ అందించారు. ఈ కార్యక్ర మంలో మండల విస్తరాణాధికారి దశరధ రామిరెడ్డి, మండల కార్యాల యం సీనియర్ అసిస్టెంట్ పిల్ల కదుపు చంద్ర,మండల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు,మండల స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని నేల టూరుకొండాయిపాలెం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ ఆధ్వర్యంలో వరికి ప్రత్యామ్నాయంగా సాగు చేయాల్సిన పంటల సాగుపై, భూసార పరీక్షలపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు పూర్తయినందున నేల సారం కోల్పోకుండా అదును బట్టి ఆరుతడి పంటలైన మొక్కజొన్న, వేరుశనగ లేదా వర్షాధారంగా పెసర, మినుము, నువ్వు సాగు చేసుకోవాల్సిందిగా సూచించారు. ప్రతి రైతు తమ పొలాలకు భూసార పరీక్షలు చేయించుకొని, రైతులు సాయిల్ హెల్త్ కార్డు పొందాలన్నారు. రైతులు తప్పనిసరిగా ప్రస్తుత సీజన్ కు అవసరమైన ఆరుతడి పంటలు లేదా వర్షాధార పంటలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. భూసార పరీక్షల ఆవశ్యకత, మట్టి నమూనాల సేకరణ విధానంపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

కలువాయిలో పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి గ్రామంలో పచ్చిరొట్టె విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించరు, ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ పచ్చిరొట్టె విత్తనాలు భూమిలో వేయడం వలన భూమిలోని సేంద్రియ కార్బన శాతం, నత్రజని శాతం పెరిగి,భూమి బాగా గుళ్ళబారి నేల సారవంతంగా మారుతుంది. ప్రస్తుతం కలువాయి మండలానికి గాను 63 క్వింటాళ్ల జీలుగ,36.7 క్వింటాళ్ల జనుము వచ్చింది.జీలుగ పూర్తి ధర రూ.12300 /క్వింట, జనుము పూర్తి ధర రూ.10900 /క్వింటా ఉన్నది.ప్రభుత్వం రైతులకు 50% రాయితితో జీలుగా రూ.6150/క్వింటా జనుము రూ.5450 /క్వింట అందజేస్తున్నది.కావున పచ్చి రొట్టె విత్తనాలు కావలసిన రైతులు ఆయా గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకుని ,సదరు నగదును చెల్లించి విత్తనాలు పొందవచ్చని తెలిపారుఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు చల్ల రఘురామిరెడ్డి,కలువాయి నీటి సంఘం అధ్యక్షుడు చల్ల విజయభాస్కర్ రెడ్డి, జనసేనా నాయకులు మనోహర్, మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్,వ్యవసాయ విస్తరణ అధికారి డి.రామకృష్ణ,మేఘన, సాయి ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

ఉగ్ర దాడిపై ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఖండన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:జమ్ము కాశ్మీర్లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడిని ముష్కర మూకల పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదన్నారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా అభివర్ణించారు.ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కలువాయి: మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హైస్కూల్ విద్యార్థులు సంకల. హన్సిత (580) మార్కులతో స్కూల్ ప్రథమ స్థానం సాధించగా, కలిచపూడి. మేఘన (514) మార్కులతో స్కూల్ ధ్వితీయస్థానం సాధించగా, విరపారెడ్డి. ప్రవల్లిక రెడ్డి (511)మార్కులతో తృతీయ స్థానం సాధించి ప్రభంజనం సృష్టించారు. పాఠశాల కరెస్పాండంట్ శ్రీధర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జ్ యం. సుధీర్ లు అభినందించారు.

ఉగ్ర దాడిని నిరసిస్తూ జనసేన మౌన దీక్ష

విశాలాంధ్ర-ఉదయగిరి : పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, దాడిలో వారి మృతి కి సంతాప ప్రకటిస్తూ గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్ లో నియోజకవర్గ పి ఓ సి కొట్టా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కల్లూరు సురేంద్ర రెడ్డి అధ్యక్షతన జనసేన పార్టీ మౌన దీక్ష చేపట్టింది. ఈ సందర్భంగా పిఓసి కొట్టే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సంతాపదినాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పట్టణంలో తీవ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలియజేస్తూ మౌన దీక్ష చేపట్టామన్నారు. కాశ్మీర్ లో పర్యాటకులను, ముష్కరులు కాల్చి చంపటం దారుణమని, మృతులకు,ఆత్మ శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తామన్నారు. మృతుల్లో కావలి వాస్తవ్యుడు జన సైనికుడు సోమిశెట్టి మధుసూదనరావు, ఉండటం, అత్యంత బాధాకరమైన విషయం అని అన్నారు మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆల్లూరి రవీంద్ర, మండల అధ్యక్షులు కల్లూరి సురేంద్ర రెడ్డి, రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు కమతం శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ చింతలమైన బయన్న నాయకులు రోశయ్య,దుత్తలూరు మండల అధ్యక్షులు రవికుమార్, వింజమూరు అధ్యక్షులు బండారు సత్యనారాయణ, వరికుంటపాడు మండల అధ్యక్షుడు రసూల్ పటాన్, కలిగిరి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన వీర మహిళ సరిత ఉదయగిరి మండల సీనియర్ నాయకులు కుర్ర కృష్ణ యాదవ్ పట్టణ నాయకులు నాకెళ్ళ రవి మండలం ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ జన సైనికులు గువ్వల వెంకీ, లిఖిత్, వెంకట ప్రసాద్ 8 మండలాల జనసేన కార్యకర్తలు టిడిపి జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో మట్టి రోడ్డు నిర్మాణం

సర్పంచ్ దిలీప్ కుమార్‌ను అభినందించిన గ్రామస్తులు

విశాలాంధ్ర-వరికుంటపాడు: మండల కేంద్రమైన వరికుంట పాడులో పలువురు రైతుల విజ్ఞప్తుల మేరకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలతో గ్రామంలోని పొలాలకు వెళ్లేటువంటి రోడ్డుకు పంచాయతీ నిధుల నుంచి స్థానిక సర్పంచ్ దిలీప్ కుమార్ చొరవ తీసుకొని రోడ్డు వెంబడి ఉన్నటువంటి కంపచెట్లను ఆ రోడ్డుకు మట్టిని తొలించేందుకు తీర్మానించారు. ఆ తీర్మానం మేరకు గురు వారం మట్టి రోడ్డును ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా అవస్థలు పడుతున్నటువంటి పలువురు రైతులు ఆ మట్టి రోడ్డు నిర్మాణంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్‌ను రైతులు అభినందిస్తున్నారు. శాసనసభ్యులు కాకర్ల సురేష్ దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లిన వెంటనే పంచాయతీ నిధుల నుంచి మట్టి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాకర్లను, పంచాయతీ పరిధిలోని సమస్యలను వేగంగా పరిష్కరించడంలో చొరవ చూపే సర్పంచి దిలీప్ కుమార్‌ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

పది ఫలితాల్లో 581 మార్కులతో వి.సుప్రీతి విజయకేతనం

విశాలాంధ్ర-రాపూరు: 600 మార్కులకు 581 మార్కులతో వి. సుప్రీతి అనే విద్యార్థిని మండల స్థానం కైవ సం చెసుకొందని,పదోవ తరగతి ప బ్లిక్ పరీక్ష ఫలితాలలో తమ విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారని రాపూరు లోని జీపీ నరసింహం పాఠశాల కరస్పాం డెంట్ బౌలిగర్ల శివ కుమార్, ప్రధానోపాధ్యాయులు బిల్లు వెంచురత్న ప్రసాద్ పేర్కొన్నా రు. పదోవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను వి. సుప్రీతి 581 మార్యులు సాధించి ముండల ప్రథ మ స్థానంలో నిలువగా, వి.గీతికా 569 మార్యులు, మొహ్మద్ షోయ బ్ 660,కె. శ్రీనివాసులు 568, యం. ప్రవీణ 564, మోహిత్ 589,కె. గీతి కా రెడ్డి 563, హానిఫా బాను 552,టి శృతి 526, క్రాంతి కళ్యాణ్ 517, పి. వర్మిత 514, అలిమా సాడియా 503, మార్కులు సాధించారన్నారు. 550 మార్యులకు పైగా ఎనిమిది మంది ,600 మార్పులకు పైగా 12 మంది మార్కులు సాధించారన్నారు.కరస్పాండెంట్ బౌలిగర్ల శివకుమార్ మాట్లాడుతూ తమ విద్యార్థులు మండల స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమం లో వీల్లు చెందు రత్న పరసాద్, డైరెక్టర్లు, బీ.శ్రీలక్ష్మికి రమ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో దామరమడుగు రైతుల భేటీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో దామరమడుగు చెరకు రైతులు భేటీ అయ్యారు. నెల్లూరులోని విపిఆర్ నివాసంలో ఆమెతో భేటీ అయి వివిధ అంశాలపై మాట్లాడారు. ఫ్యాక్టరీతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, చెరకు రైతుల సంక్షేమంపై ఆమె చేస్తున్న కృషిని కొనియాడారు. అలాగే పలు అంశాలను చెరకు రైతులు ఆమె దృష్టికి తెచ్చారు. రైతులకు వారి వాటా ధనం ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని చెల్లించేందుకు ఏర్పాటు చేయాలని కోరారు. అత్యంత విలువైన షుగర్ ఫ్యాక్టరీ భూములను ప్రైవేటుపరం కాకుండా కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి, వీలైనంత త్వరగా రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా షుగర్ ఫ్యాక్టరీ లో కార్మికుల బకాయిలు చెల్లించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో షుగర్ ఫ్యాక్టరీ అంశాలపై పలుమార్లు చర్చించినట్లు వివరించారు. దాంతో చెరకు కార్మికులకు 29 కోట్ల బకాయిలు, రైతులకు చెల్లించాల్సిన వాటాధనం చెల్లింపు పై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. అలాగే భూములను ఏపీఐఐసీకి కేటాయించి కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటుకు నిర్ణయించారన్నారు. ఈ విషయంలో రైతులందరూ సహకరిస్తే ఆ స్థలాల్లో వేలాది మందికి ఉపాధి కల్పించేలా పరిశ్రమలు ఏర్పాటు చేసి కోవూరు అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మాటలకు చెరుకు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన ప్రశాంతమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యేకు తాము ఎప్పుడూ మద్దతుగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ రెడ్డి, బెజవాడ జగదీష్, కేవీ శేషయ్య, చెరకు రైతులు సోమారెడ్డి మల్లికార్జున, వత్సల హరి రెడ్డి, హరిషోత్తమరెడ్డి, పాలిచర్ల వేణు రెడ్డి, పోనకా రవీందర్ రెడ్డి, కొండా రఘువులు, మానేగుంట శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరులో పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-ముత్తుకూరు : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగమణి మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ తోని క్రింది స్థాయిలో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని నాడు మహాత్మా గాంధీ పిలుపునివ్వడం జరిగిందన్నారు. దేశ రాష్ట్ర ల భివృద్ధిని కొలవాలంటే క్రింది స్థాయిలో గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధి చెందింది అనేది ముఖ్యమని ఆమె సూచించారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం కూడా అభివృద్ధి చెందుతుందనేది ప్రభుత్వ ధ్యేయమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గన్నవరపు సుగుణ, ఏవో శివ భాస్కరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అమ్మనమ్మ, మంజుల ఏపిఎం. నిర్మల, సచివాలయ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరులకు జోహార్లు

విశాలాంధ్ర-ముత్తుకూరు : మాదిగ దండోరా పోరాటంలో అమర వీరులకు జోహార్లను జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని పీడతా పోలూరు రోడ్డు వద్ద ఎంఆర్పిఎస్ సర్వేపల్లి నియోజకవర్గం నాయకులు మల్లాల కృష్ణయ్య షాపులో మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాటం నెరవేరిందని ఎన్నో అవమానాలను, ఆంక్షలు ఎదుర్కొని పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ నిలబడడం జరిగిందని ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలు ఎంతో సహకరించారని ఆయన తెలిపారు. మాదిగ సోదరులందరూ ఐక్యంగా ఉండి ఈ పోరాటం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆలూరు గౌతం మాదిగ, పల్లాల శ్రీనివాసులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ ర్యాంకర్‌కు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అభినందన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పదో తరగతి పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 597 మార్కులతో 4వ ర్యాంకు సాధించిన కొడవలూరు మండలానికి చెందిన పల్లంరెడ్డి సురేష్‌రెడ్డి కుమార్తె పల్లంరెడ్డి ఇందుప్రియను కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం నెల్లూరులోని విపిఆర్ నివాసంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆమెతో ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. నియొజకవర్గానికి చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలనిఆకాంక్షించారు.

మండలంలో రెండవ స్థానంలో నిలిచిన యాసన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పట్టణానికి చెందిన మాధవ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రభం జనం సృష్టించారు. ఏ. యాసన విద్యార్థిని 600 మార్కులకు గానూ 576 మార్కులు సాధించింది. అదే విధంగా మండలంలోని మూడవ ర్యాంక్ సాదించిన పి. యాస్మిన్, అయిదవ ర్యాంక్ సాదించిన ఆర్. లక్ష్మీ ప్రణీత చేజిక్కిచ్చుకున్నారు. ర్యాంకులు సాదించిన ఘనత మన మాధవ పాఠశాలకే దక్కుతుందని కరెస్పాండెంట్ తెలిపారు. అయిదుమందికి పైగా విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించిన ట్లు పాఠశాల కరస్పాండెంట్ పెద్ది బోయిన శ్రీహరి, ప్రధానోపాధ్యాయులు ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాం డెంట్, పాఠశాల ఉపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జువ్వలదిన్నెలో జాతీయ విపత్తుల నిర్వహణ,రక్షణచర్యలపై మాక్ ఎక్సర్‌సైజ్

విశాలాంధ్ర-బిట్రగుంట: జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకుబోగోలు మండలంజువ్వలదిన్నెలో గురువారంజాతీయవిపత్తుల నిర్వహణ రక్షణచర్యలపై కావలి ఆర్డిఓ వంశీకృష్ణ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు,సిబ్బందితో మాక్ఎక్సర్సైజ్ నిర్వహించారు. అనుకోకుండా ప్రకృతి వైపరీత్యాలతో విపత్తులు సంభవించి నప్పుడు తీసుకోవలసిన తక్షణరక్షణ చర్యలు, క్షతగాత్రులను రక్షించటంపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు రెవెన్యూ, పోలీస్, ఎన్డిఆర్ఎఫ్, అగ్నిమాపక, తీరప్రాంత రక్షణదళం,విద్యుత్తు, పంచాయతీ రాజ్,రోడ్లుభవనాలు, ఆరోగ్యశాఖలద్వారాఅందించే సేవలను మాక్ ఎక్సర్సైజ్ ద్వారా ప్రత్యక్షంగా కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు,రక్షణ బృందాలు,గ్రామప్రజలు తదితరులుపాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసులు దాడులు

విశాలాంధ్ర -కలువాయి : మండల కేంద్రమైన కలువాయి లోని సీతారాంపల్లికి వెళ్లే మార్గమధ్యంలోని చింతతోపు లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో కలువాయి ఇన్చార్జి ఎస్ఐ రామకృష్ణ, సిబ్బందితో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి4570 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

బెల్ట్ తీసేది ఎవరు...?

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

మామూళ్ళ మత్తులో సంబంధిత అధికారులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని బెల్ట్ షాపుల పైన చర్యలు తీసుకోవాల్చిన సంబంధిత అధికారులే మామూళ్ళ మత్తులో ఉంటే మరి బెల్ట్ షాపులు తీసేది ఎవరని మండలంలోని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పోకూరు, కళవల్ల, వలేటివారిపాలెం గ్రామాలలో మూడు మధ్యం దుకాణాలు ఉన్నాయి.అయితే మండలంలో 21 గ్రామపంచాయతీలు ఉండగా .అందులో సుమారు 36 గ్రామాలు ఉన్నాయి.ప్రతి గ్రామంలో 5 నుండి 10 బెల్ట్ షాపులు నడుపుతున్నారు.ఈ బెల్ట్ షాపులకు వైన్ షాపుల నుండి వారే తీసుకొని వెళ్లి ఇస్తారు. అయితే ఒక బాటిల్ పైన రూ.20 నుండి 30 వరకు అధికంగా వసూలు చేస్తున్నారు.బెల్ట్ షాపువారు మరో రూ.20 పెంచి మొత్తం 40నుండి 50 రూపాయలు అధికంగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ అధికారులకు ఎవరైనా గ్రామస్తులు తెలియజేస్తే వెంటనే అధికారుల నుండి వైన్ షాపు యజమానికి ఫోన్ పోతుంది. అంటే దీన్ని బట్టి ఎక్సైజ్ అధికారులకు, బెల్ట్ షాపు నిర్వాహకులకు ఎంతటి అనుబంధం ఉందో వారి వద్ద నుంచి వీరు ఎంత మాత్రం మామూలు అందుతున్నాయో అర్థం అవుతుంది.పగలంతా కష్టపడి సాయంత్రం మధ్యం పుచ్చుకొనే అలవాటు ఉన్న వారు ఒక కోటర్ పై రూ.50 అధికంగా చెల్లించి కొంటున్నారు. కూలి చేసుకొని సంపాదించేవారి నుండి అధిక మొత్తంలో సొమ్ము చేసుకుంటున్న ఇది ఏది పట్టనట్లు నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై తీవ్రస్థాయిలో విమర్శలు కుమ్మరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతస్థాయి అధికారులు చర్యలు తీసుకొని బెల్ట్ షాపులను అదుపు చేసి మధ్యం నియంత్రణను అరికట్టాలని మండలంలోని గ్రామస్తులు కోరుకుంటున్నారు.